RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 369 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 శుక్రవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## శాసనమండలి సభ్యులకు ఘనసత్కారం



హైదరాబాద్ /నగరనిజం : శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తొమ్మిది మంది సభ్యులను సన్మానించారు.మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ. జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీతో పాటు మే 1వ తేదీతో పదవీ కాలం పూర్తిచేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావును సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, మంత్రులు డి. శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యేల కలయిక



హైదరాబాద్ /నగరనిజం :బంజారాలు, లంబాడాల మాతృభాష గోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ శాసనసభలో తీర్మానం ఆమోదం పొందింది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ఎమ్మెల్యేలు బాలూ నాయక్, రాంచంద్రు నాయక్, రాందాస్ నాయక్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు శాసనసభ చాంబర్‌లో ముఖ్యమంత్రిని కలుసుకుని అభినందనలు తెలియజేశారు. లంబాడా, బంజారాల చిరకాల ఆకాంక్షగా ఉన్న గోర్‌బోలి భాషకు గుర్తింపు కల్పించే విధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నారు

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్/నగరనిజం: రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ముందుకొచ్చినా, రాజకీయ ప్రయోజనాల కోసం భూ సేకరణను అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై ఆయన మండిపడ్డారు.

తమ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని, ఒక్క పరిశ్రమ వెళ్లిపోయినా వంద పరిశ్రమలను తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేసి 2028లో ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడుగుతామని ఆయన తెలిపారు.

2

## తెలంగాణ శాసనసభలో నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం



హైదరాబాద్ /నగరనిజం :లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపకుండా ముందుకు సాగుతున్న తీరును తీవ్రంగా తప్పుబడుతూ తెలంగాణ శాసనసభ తీర్మానం చేసింది. లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రస్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.

తీర్మానంలో పునర్విభజన ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని కోరారు. రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించకుండా చేపడుతున్న ప్రస్తుత కసరత్తు దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించే ప్రమాదముందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో పారదర్శకత లేకుండా కేంద్రం ముందుకు సాగుతున్న తీరుపై ఈ తీర్మానం ద్వారా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల అనంతరం మాత్రమే పునర్విభజన జరగాలని స్పష్టం చేశారు.

జాతీయ జనాభా స్థిరీకరణ లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని, జనాభా నియంత్రణ అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోకూడదని తీర్మానంలో పేర్కొన్నారు. పార్లమెంట్ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించడంతో పాటు తాజా జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను పెంచాలని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం కోరింది. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలను 153కి పెంచాలని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం తక్షణమే రాజ్యాంగ సవరణలు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించేలా ఉండకూడదని, రాజకీయాలకు అతీతంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య అసెంబ్లీలో మాటల యుద్ధం



హైదరాబాద్, మార్చి 27,(నగరనిజం) : రాష్ట్ర అసెంబ్లీలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పుల పరంపర, రుణమాఫీ వివరాలను వెల్లడించారు.

### కేసీఆర్ హయాంలో అప్పుల పెరుగుదల

2014 నాటికి రాష్ట్రంపై 16 మంది ముఖ్యమంత్రులు చేసిన మొత్తం అప్పు రూ.90,160 కోట్లు అయితే, కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో రూ. 8,19,151 కోట్ల అప్పు చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చును రూ. 36 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచారని, ఆ ప్రాజెక్టులో అవినీతి జరిగినట్లు కమిషన్ నివేదిక ఉందని తెలిపారు.

### కేంద్రంలో బీఆర్ఎస్ హయాం ,కాంగ్రెస్ హయాం

రైతుల రుణమాఫీపై కూడా తీవ్ర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16,908 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని, కానీ తమ ప్రభుత్వం పది నెలల్లోనే రూ. 20,617 కోట్లు మాఫీ చేసిందని సీఎం వివరించారు. రైతులకు ఎగ్గొట్టిన రైతుబంధు నిధులను కూడా తన ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు.

### "కక్ష సాధించాలనుకున్నా, చర్లపల్లిలో ఉండేవారు"

బీఆర్ఎస్ నేతలు తమపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. "నేను నిజంగా కక్ష సాధించాలనుకున్నా, చర్లపల్లి జైల్లో ఉండేవారు" అని ఘాటుగా స్పందించారు.

### "ఇంగ్లీష్ ముక్కలు మాట్లాడితే గొప్ప కాదు"

కేటీఆర్ ప్రసంగ శైలి పట్ల కూడా సీఎం వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. "ఇంగ్లీష్ ముక్కలు మాట్లాడటం గొప్పతనం కాదు. చైనా, జపాన్, జర్మనీ వాళ్లకు ఇంగ్లీష్ రాదు, కానీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు.

### "కాళేశ్వరం అవినీతి నివేదికను సభలో పెడతాం"

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, దీనిపై వచ్చిన కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని సీఎం ప్రకటించారు. "మీరు ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో భారీగా ఖర్చు పెంచారు. భూములను బలవంతంగా సేకరించారు" అని బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సభలో జరిగిన ఈ సంభాషణ తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది.

## అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు

### తెలంగాణ పాలనపై కాంగ్రెస్‌పై తీవ్ర ఆక్షేపణలు

హైదరాబాద్, మార్చి 27,(నగరనిజం) : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదని, ప్రజా పీడనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన ప్రభుత్వాన్ని తప్పుబట్టారు.

### కాంగ్రెస్ పాలనపై విమర్శలు

కేటీఆర్ మాట్లాడుతూ, "తెల్లారి లేస్తే ప్రజా పాలన అంటారు, కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి అంతే" అని అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ చెప్పిన హామీలు అర్థరహితంగా మారాయని, పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.

### ఆర్థిక నిర్వహణలో కాంగ్రెస్ వైఫల్యం

తెలంగాణ రాష్ట్రం దివాళా తీయలేదని, దేశానికి 5.1% జీడీపీ అందిస్తున్న ఒక ధనిక రాష్ట్రమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆదాయ వృద్ధి జరిగిందని, రైతులకు పెద్దఎత్తున మద్దతు అందించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.1.59 లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు.

### కేంద్రంపై విమర్శలు

తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన నిధులు కేటాయించలేదని కేటీఆర్ విమర్శించారు. "కేంద్రంపై పోరాటానికి మేమూ సిద్ధం" అని తెలిపారు.

### "తెలంగాణ జాతిపిత కేసీఆరే"

కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా అభివర్ణిస్తూ, సీఎం రేవంత్‌రెడ్డి పాలన వైఫల్యాలను ఎత్తిచూపారు. రేవంత్‌రెడ్డిని "బూతుపిత"గా సంబోధించారు.

### ప్రత్యక్ష ప్రతిపక్ష ధోరణి

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించిన కేటీఆర్, రానున్న రోజుల్లో ప్రభుత్వానికి గట్టి ప్రతిపక్షంగా నిలుస్తామని తెలిపారు. "మీ తిట్లే మాకు దీవెనలు, మీ తప్పుడు పాలన ప్రజలు తట్టుకోలేరు" అని అన్నారు.



**మెయిన్ పేజీ తరువాయి**

అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత సీఎం హామీ ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అలాగే, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ హామీ ఏమయ్యిందని నిలదీశారు. కొడంగల్‌లో జరిగిన లగచర్ల ఘటన వెనుక బీఆర్ఎస్ నేతల హస్తం ఉందని ఆరోపించారు. వారి రెచ్చగొట్టింపు వల్లే రైతులు ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడ్డారని విమర్శించారు.

ఫార్మా పరిశ్రమల వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని స్పష్టంగా తెలిసినా ప్రతిపక్షాలు కావాలని అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందకూడదన్నదే బీఆర్ఎస్ లక్ష్యమని, అందుకోసం కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. గ్రీన్‌ఫార్మా సిటీ ఏర్పాటు చేసి, ఫార్మా పరిశ్రమల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ. 2లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని తెలిపారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని శ్రీధర్‌బాబు విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనం తీసుకురావడం వంటి హామీలు విస్మరించాయని ఆరోపించారు. గత పదేళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయని తెలిపారు. డీలిమిటేషన్‌పై బీజేపీ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**నారాయణపేట, మార్చి 27, ( నగరనిజం): నారాయణపేట లాలోని మరికల్ మండల కేంద్రంలో గల రిషి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. కలెక్టర్‌గా దీక్షిత, డీఈవో నిత్యశ్రీ, ఎంఈఓ గా కల్పన, ప్రిన్సిపల్‌గా శ్రీ గణేష్, పిఈటిగా,అటెండర్స్‌గా 25 మంది విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల బహుమతులు ప్రధానం చేశారు, పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**

# మందిపల్లి గ్రామంలో ఎండిపోతున్న వరిపంటలు పట్టించుకోని భారతీయ అధికారులు



నారాయణపేట, మార్చి 27 ( నగర నిజం ): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని మందిపల్లి గ్రామ శివారులో పంట పొలాలు ఎండిపోయి రైతులు నష్టపోయిన సందర్భంగా రైతులను ఆదుకోవాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఎండిన వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. రాష్ట్ర మొత్తం భూగర్భ జలాలు అట్టడుగుపోయి బోర్ల ఎండిపోయి సందర్భంగా రైతులు వేసినటువంటి వరి పంట ఎండిపోతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని,కాంగ్రెస్ ప్రభుత్వం గానీ,స్థానికంగా ఉన్నటువంటి ఎవరు కూడా రైతులని పరామర్శించకుండా రైతుల బాధలు తెలుసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు. తక్షణమే రైతులకు ఎకరాకి 30 వేల చొప్పున నష్టపరియారాన్ని అందించాలని చెప్పి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జట్రం గోవర్ధన్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసిలు ఉమేష్ కుమార్, కే.మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి శివరాజ్,మాజీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ రాఘవేందర్ గౌడ్,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి వెంకట్ రెడ్డి,నారాయణ, కిష్టాపురం శ్రీను,రవి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏ.ఐ ) రాష్ట్రస్థాయి బృందం పరిశీలన



నారాయణపేట,మార్చి 27, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ప్రాథమిక పాఠశాల కొల్లంపల్లి ప్రాథమిక పాఠశాల జాజాపూర్ లో రాష్ట్రస్థాయి బృందము ఏక్ స్టెప్ ఫౌండేషన్ సభ్యులు అవంతి శరణ్ ఆకాష్ బృందము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) విద్యార్థుల గణితము తెలుగు సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థుల యొక్క కంప్యూటర్ లాగిన్ విధానము కంప్యూటర్లో గణితానికి సంబంధించిన సామర్థ్యాలను విద్యార్థులు చేసే విధానాన్ని విద్యార్థులకు తెలుగు పదాలు చదివించి వారి సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగింది. ఏఐ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల స్థాయిలో విద్యార్థుల కంప్యూటర్ వారి బంగారు భవిష్యత్తు దారులు వేసినట్లు రాష్ట్రస్థాయి బృందము తెలియజేశారు. ఈ బృందంలో అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి,హెచ్. భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# పూసల్పాడు గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

- రూ,12 లక్షలు మంజూరు
- పేట జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి




నారాయణపేట, మార్చి 27, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని పూసలపాడు గ్రామంలో సీసీ రోడ్డును పనులను జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది..ఈ సంధర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్లను వేయడం ద్వారా పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారి కృషి వల్ల మరికల్ మండలానికి ఈ సంవత్సర కాలంలో కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,అలాగే ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేయాలని కోరారు.దీంట్లో భాగంగా రూ,12 లక్షల రూపాయలతో పూసలపాడు గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, పూసలపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, హర్షవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారెడ్డి, కృష్ణారెడ్డి, రామాచారి జనార్దన్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్,సత్యన్న, రామకృష్ణారెడ్డి,జంగిడి రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# భావవ్యక్తీకరణలో బాగమే సీనియర్ జర్నలిస్ట్ గంగన్న అరెస్టు

- పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీ పై వార్త ప్రచురించడం నేరంగా భావిచండం అప్రజాస్వామికం.
- ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి.



జవహర్ నగర్ నగర నిజం న్యూస్ మార్చ్ (27) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ నగర్‌గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో నీతి, నిజాయితీ విలువలకు మరో పేరుగా నిలిచిన కామారెడ్డికి చెందిన ఒక ప్రముఖ జర్నలిస్టు గంగన్న ను గురువారం రోజు జూకల్ పోలీసులు అక్రమ అరెస్టుకు గురిచేయడాన్ని ఐ.ఎఫ్.టి.యు.జాతీయ కార్యదర్శి షేక్ షావలి పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బుదవారం రోజు ఒక పాఠశాలలో పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్ ద్వారా ప్రచురించినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నేరంగా పరిగణించి, గంగన్నను ఉదయం తన నివాసం నుండి భయటకు తీసుకెళ్ళారని, ఈక్రమంలో కుటుంబ సభ్యులు అడ్డుతగిలారని అన్నారు. ఒక విషయంపై మాట్లాడడానికి మాత్రమేనని, అలా భయటకు వెళ్ళి టీ త్రాగి పంపిస్తామని జూకల్ పోలీసులు కుటుంబ సభ్యులను నమ్మించేలా వ్యవహరించేలా చేశారని అన్నారు. ఆతర్వాత బలవంతంగా తమ అదుపులోకి తీసుకొని, అరెస్టుకు గురిచేయడం లాంటి చర్య ప్రతిక స్వేచ్ఛ, స్వతంత్రాలపై, భావవ్యక్తీకరణపై జరిగిన దాడిలో బాగంగా జరిగిన అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఇప్పటికైన పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీపై విచారణ జరుపకుండా, వాస్తవాలను సేకరించి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేలా వ్యవహారించిన ఒక జర్నలిస్టును ప్రశంసించాలని కానీ, అందుకు విరుద్ధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు వత్తాసుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటయిన విషయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దగా తేడాలేదని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పక్షాన నిలబడి, ఎందరు, ఎన్నిరకాల బెదిరింపులకు పాల్పడిన అదరలేదు, బెదరలేదు అని గుర్తుచేశారు. నేడు పేపర్ లీకేజీ పై ఇలా కక్ష్యాపూరితమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదంటే? దీని వెనుక పెద్ద కుట్ర కోణమే దాగుందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఒక పత్రికకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ, నిజామాబాద్, జూకల్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి మాఫియా దందాలపై వార్తలు సేకరించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజల ముందుకు తేవడం గిట్టని కొందరు అవినీతి అధికారులు, మాఫియా దళారుల పన్నాగంలో బాగంగా, పదవ తరగతి లీకేజీని ఒక కారణంగా చూపి, అతని నైతికతను, విలువలను దెబ్బతీసే కుట్రలో బాగమే పోలీసులను ఉసిగొల్పారని ఆరోపించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, గంగన్నను విడుదల చేయాలని షేక్ షావలి డిమాండ్ చేశారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 27,( నగర నిజం):నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# రైతులకు నష్టపరిహారం అందజేత కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే విడత లో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 5,80,00,000 /-కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమం లో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నాఫీస్ ఫాతిమా, టీ ఎస్ ఐ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు ఉన్నారు..

# మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

- గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 నగర నిజం : మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి. ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు , సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు . సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు.సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 128 సెంటర్లలో ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 34 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గన్ని బ్యాగులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ ,సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సరోజ, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

- ఇంగ్లీష్ లో ధారాళంగా మాట్లాడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి
- వై ఓ సి సేవలను కొనియాడిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 నగరనిజం : ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల బోధన గావించి , పిల్లలు ఆంగ్లం లో ధారాళంగా మాట్లాడటం హర్షించదగిన విషయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టరేట్ సమావేశము హాలు నందు జరిగిన యంగ్ ఓరేటర్స్ క్లబ్ మరియు బొస్చ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యా కదంబం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన వై ఓ సి యంగ్ ఓటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా లో ఉన్నటువంటి ఉన్నటువంటి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించడం జరిగిందని , ఇంగ్లీష్ కు సంబంధించి విద్యార్థులు దారాళంగా ఇంగ్లీషు మాట్లాడడానికి ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు మరియు యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించడం జరిగిందని , ఇంగ్లీష్ మాట్లాడడానికి ఉపాద్యాయులు బోధన జరిపించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై ఓ సి చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. అదేవిధంగా వైఓసి క్లబ్ ద్వారా పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంగ్లీష్ పట్ల మరింత శ్రద్ధను చూపిస్తూ పిల్లలకు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తిని కలిగించేలా భోధించాలని సూచించారు. విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ భాషను కూడా కచ్చితంగా నేర్చుకుని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి రేణుక దేవి ,మరియు వై ఓ సి సభ్యులు, డిఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# -చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఖబర్దార్ - హైడ్రా కమీషనర్ రంగనాథ్

- శంషాబాద్ పరిధి లోని తొండుపల్లి చెరువు వద్ద ఆక్రమణలను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్
- చెరువు వద్ద ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు రంగనాథ్ ఆదేశం





రాజేంద్రనగర్, మార్చి27(నగరనిజం ప్రతినిధి):చెరువులు, ప్రభుత్వ భూములను చెరబట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైడ్రాక్ కమీషనర్ రంగనాథ్ మరోసారి తీవ్రంగా హెచ్చరించారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి చెరువు వద్ద ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన ప్రకటించారు. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా స్మశానవాటికల్లో, ప్రభుత్వ భూముల్లో హెూల్డింగులు నెలకొల్పే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ శంషాబాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు హైడ్రా కమీషనర్ రంగనాథ్. ఈ మేరకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి చెరువు వద్ద ఫ్రీడమ్ ఫైటర్స్ భూములకు అనుకొని చేసిన వెంచర్ వారు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో కమీషనర్ రంగనాథ్ తొండుపల్లి చెరువును పరిశీలించారు. చెరువు వద్ద ప్రభుత్వ భూమిలో మట్టిపోసి చదును చేస్తున్న వైనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని కమిషనర్ రంగనాథ్ శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన హైడ్రా కమీషనర్ రంగనాథ్.... తొండుపల్లి వద్ద సర్వేనెంబర్ 109 లోని దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన భూములు వెంచర్ చేసిన కొందరు సర్వేనెంబర్ 109 లోని ప్రభుత్వ భూమిని పార్కింగ్ స్థలంగా చూపించి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమీషనర్ రంగనాథ్ శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ తోపాటు మున్సిపల్ కమీషనర్ సుమన్ రావును ఆదేశించారు. ప్రభుత్వ భూములతో పాటు చెరువులను ఆక్రమించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూములు చెరువులను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

## చారీ నగర్ వద్ద కుంటలను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు -కమీషనర్ రంగనాథ్

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారీ నగర్ రోడ్డులో గొల్లోని కుంట తదితర కుంటలను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ మరోసారి ప్రకటించారు. కొందరు కుంటలను వెంచర్ గా మార్చి అమ్మి సొమ్ము చేసుకున్నట్లుగా గుర్తించామని చెప్పారు. అయితే ప్లాట్లు కొనుగోలు చేసిన వారు సామాన్య ప్రజానీకం కావడంతో వారిపై చర్యలు తీసుకోలేదని ప్రకటించారు. మరోవైపు కుంటలను కబ్జా చేసిన వారిపై తప్పనిసరిగా స్థానిక పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రవీందర్ దత్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్, వాడొద్దు... పర్యావరణాన్ని నష్టపరచొద్దు

- సీఎం చేత ప్లాస్టిక్, వినియోగం - ప్రమాద ఘంటికలు' పుస్తక ఆవిష్కరణ
- పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్: మంత్రి సురేఖ
- మండలి చైర్మన్, స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు స్టీల్ టిఫిన్ బాక్సు అందజేత



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 నగర నిజం :తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని... పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంత్రి కొండా సురేఖ పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని వివరించారు. వీటిలో 79% ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారన్నారు. మిగిలిన 12% ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై వదిలేస్తున్నారని చెప్పారు. 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు... మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయన్నారు. మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్ లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత, ఎస్యూపీ వద్దు... సే నో టూ ఎస్?యూపీ నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్?యూపీ వినియోగం పూర్తిగా నివారించి బయో డిగ్రెడబుల్? వస్తువులను వాడాలని కోరారు.ప్లాస్టిక్ కవర్లు... నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు. అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని.... వీరందరి సురేఖ కాపర్ బాటిల్ నేతలందరికీ అందజేశారు. ప్లాస్టిక్ బాక్సులలో ఆహారాన్ని వినియోగించొద్దని తెలియజేస్తూ స్టీల్ టిఫిన్ బాక్సును అందజేశారు.

# పేట ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం

- పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి




నారాయణపేట,మార్చి 27, ( నగర నిజం ):వేణి రావు ఫౌండేషన్ వారు నారాయణపేట మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ కి అంబులెన్సు ను అందజేశారు. గురువారం హైదరాబాద్ లో ఫౌండేషన్ అధినేత రత్న ఆధ్వర్యం లో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డికి కీ ఇచ్చి అంబులెన్సు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం



హైదరాబాద్ మార్చి 27 (నగరనిజం న్యూస్ ) శివసేన గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణ గూడా శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం హిందూ సామ్రాజ్య దినోత్సవం, ప్రతి సంవత్సరం ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా జరుపుకుంటారు.ఛత్రపతి శివాజీహిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు.1674 జూన్ 6న (జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి) రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారు.శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడు.ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవినాష్ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ కుమార్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గౌటి గణేష్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కరణ్ సూర్య వంశీ తదితరులు పాల్గొన్నారు

# స్టార్‌మాలో మరో సంచలనం.. "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2"

- 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై ఈ షో మార్చి 29 న ప్రారంభం
- శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరించబోతోన్న స్టార్ మా




హైదరాబాద్ మార్చి 27 (నగరనిజం న్యూస్ ) పదహారు మంది సెలెబ్రిటీలు.. ఇద్దరు స్టార్ లీడర్స్.. ఒక ఎనర్జిటిక్ ప్రేజెంటర్.. ఒక సక్సెస్ ఫుల్ ఫార్మాట్.. గెలవాలనే పట్టుదల.. ఓటమి ని గెలుపుగా మలుచుకోవాలనే తపన.. ఒకే వేదికపైన ప్రేక్షకులకు వినోదం అందించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తే.. ? ఆ వేదిక పేరు, ఆ వేడుక పేరు "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్". ఇది స్టార్ మా అందించబోతున్న సరికొత్త షో. కిరాక్ బాయ్స్, కిలాడి గాళ్స్ హెూరా హెూరీగా పోటా పోటీగా తలపడబోతున్నారు. ఇది – అమ్మాయిలకీ అబ్బాయిలకీ మధ్య ఇంటరెస్టింగ్ వైల్డ్ ఫైర్.. తగ్గేదేలే అని పోటీ పడుతున్న టీమ్స్ తో కొత్త వార్ "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2. !!సినిమా, టీవీ రంగాల్లో తమదైన ముద్ర వేసిన సెలెబ్రిటీలు ఈ షో లో రెండు టీమ్స్ గా ఓ ఆట ఆడబోతున్నారు. అటు అమ్మాయిలు, ఇటు అబ్బాయిలు ఛాలెంజెస్ తో ఒకరిని మించి మరొకరు సత్తా చూపించడానికి రెడీ అవుతున్నారు. గెలుపు కోసం ఎత్తులు, పై ఎత్తులతో ప్రేక్షకులను అలరించడానికి అన్ని అస్త్రాలు సమకూర్చుకుంటున్నారు. ఈ షో లో పాల్గొంటున్న ప్రతి కంటెస్టెంట్ ఒక్కో స్పెషల్ టాలెంట్ తో ఈ షో కి వస్తున్నారు. "ఎప్పటికీ.. నో కాంప్రమైజ్ " అనే యాటిట్యూడ్ తో ప్రతిఒక్కరు ఎదురు టీం తో తలపడబోతున్నారు.స్మాల్ స్క్రీన్ సంచలనం శ్రీముఖి ఎనర్జిటిక్ గా ఈ రెండు టీముల సమరాన్ని నడిపించబోతున్నారు. ఆర్టిస్టులను, సెలబ్రిటీ లను డీల్ చేయడంలో ఎంతో అద్భుతమైన సమయస్ఫూర్తి తో వ్యవహరించే శ్రీముఖి 16 మంది కంటెస్టెంట్స్ ని, ఇద్దరు లీడర్స్ ని బాలన్స్ చేయబోతున్నారు. ఈ షో లో ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ "కిరాక్ బాయ్స్" తరఫున లీడ్ చేయబోతున్నారు. ప్రెజెంటర్ గా, నటిగా తనకంటూ ఒక ఇమేజ్ సంపాదించుకున్న అనసూయ "కిలాడి గాళ్స్"కి ప్రతినిధిగా వుంటున్నారు. ఒకసారి గెలిచిన ఆనందంలో, దాన్ని ఈ సారి కూడా రిపీట్ చేద్దాం అనుకుంటున్న "కిరాక్ బాయ్స్", ఫస్ట్ సీజన్ ఓడిపోయిన అవమానంతో ఈ సీజన్ ఎలాగైనా కొట్టాలి అనే పట్టుదలతో రగిలిపోతున్న "కిలాడి గాళ్స్" మధ్య పోటీ చాలా చాలా ఇంటరెస్టింగ్ గా వుండబోతోంది.కిరాక్ బాయ్స్ గా ఈ షో లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు – మానస్, కాస్కో నిఖిల్, బంచిక్ బబ్లూ, పృథ్వి, శివ్, ఇమ్మాన్యుయేల్, దిలీప్, సాకేత్. కిలాడి గాళ్స్ గా పోటీ పడబోతున్నవారు – హమీదా, రోహిణి, తేజస్విని మడివాడ, సుష్మిత, లాస్య, శ్రీ సత్య, దేబ్ జానీ, ఐశ్వర్య. 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై చేయబోతున్న సందడి, సంబరం తో ఈ షో మార్చి 29 న ప్రారంభం అవుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరిం.చబోతోన్న స్టార్ మా....

# రంగోత్సవ్ సెలబ్రేషన్ లో... జిడిఆర్ హై స్కూల్ నుండి ఏడుగురు విద్యార్థుల ప్రతిభ

**ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ లో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేత**

**జిడిఆర్ హై స్కూల్ ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి ,27,(నగరనిజం): గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హై స్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్ లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన వేసిన ప్రతిభను గుర్తించి మా జి డి ఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారు. వారిలో 8 వ తరగతి తవుడ అక్షర శ్రీ హ్యాండ్ రైటింగ్ లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్, 1 వ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్ లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్ సి డి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే. మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ. వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్‌టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు. నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, 4వ తరగతి ఎన్. శ్రీహన్ ది ఎసెట్రిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్త్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్ లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్ డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు. మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు తక్షణ అమలు

- రాహుల్ గాంధీ జోక్యం అవసరం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు బహిరంగ లేఖ



న్యూఢిల్లీ మార్చి 27 (నగరనిజం న్యూస్ ) తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖను కార్యాలయం, రాహుల్ గాంధీ కార్యాలయానికి పంపించారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అనంతరం న్యూఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు చట్టబద్ధత సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంఇంద్రా సహానీ కేసులో సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ల పరిమితిని సూచించినప్పటికీ, ప్రత్యేక పరిస్థితుల్లో ఈ పరిమితిని మించవచ్చని పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో బీసీల జనాభా 56.33% గా నిర్ధారించబడింది. ఈ గణాంకాలు, గత న్యాయ నిర్ణయాలు, మరియు గవర్నర్ ఆమోదించిన బీసీ బిల్లులను రాష్ట్ర చట్టంగా అమలు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వానికి 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి పూర్తి అధికారాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వంతో కూడా మిగతా అంశాలపై సమాంతరంగా కృషిని కొనసాగించాలి. న్యాయపరమైన సమస్యలు ఎదురైతే, వాటిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. అందువల్లనే ప్రామాణిక అధ్యయనం ఆధారంగా ఈ సమస్యలను అధిగమించవచ్చు. రాహుల్ గాంధీ కీలక పాత్ర అవసరం రేవంత్ రెడ్డికి మార్గదర్శనం ఇవ్వాలితెలంగాణ అసెంబ్లీ ఇప్పటికే 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించినప్పటికీ, ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని డా. వకుళాభరణం గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ముందుకు వెళ్లేందుకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తక్షణ మార్గదర్శకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆదర్శంగా నిలవాలి పార్లమెంటు ఆమోదంతో 9వ షెడ్యూల్‌లో చేర్చాలితెలంగాణ 42% బీసీ రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేసి దేశానికి మార్గదర్శకంగా నిలవాలని, ఆపై పార్లమెంటులో బిల్లును ఆమోదింపజేసి రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కృషి చేయాలని డా. వకుళాభరణం సూచించారు. ప్రధానమంత్రి కూడా ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని కోరారు.

చట్టపరమైన న్యాయపరమైన ఆధారాలు

**• రాజ్యాంగ అనుమతులు:**

ఆర్టికల్స్ 243(6) 243(6) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

**• సుప్రీంకోర్టు తీర్పులు:**

ఇంద్రా సాహ్నీ కేసు (1992): 50% పరిమితిని దాటి రిజర్వేషన్లు ఇవ్వొచ్చని తీర్పు. కేసు (2007): 9వ షెడ్యూల్ చట్టాలు రాజ్యాంగ మౌలికత కు భంగం కలిగించకూడదని స్పష్టం. తెలంగాణ కుల గణన నివేదిక: బీసీ జనాభా 56.33% గా నిర్ధారణ. నిపుణుల కమిటీ నివేదికలు: (అనివార్యం, పూర్తిస్థాయిలో సిఫార్సులు అవసరం)బూసాని వెంకటేశ్వర్లు కమిటీన్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి కమిటీతెలంగాణ బీసీ కమిషన్ నివేదికకమిషన్లు కమిటీ నివేదికలను అధికారికంగా స్వీకరించి అమలు చేయాలి42% బీసీ రిజర్వేషన్లకు బలమైన ఆధారాలను సమర్పించేందుకు, పై రెండు కమిషన్లు మరియు ఒక కమిటీ నివేదికలను అధికారికంగా స్వీకరించి, వాటిని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. ఈ నివేదికలు బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై ప్రామాణికమైన అధ్యయనాన్ని అందిస్తాయి. ఇవి తుది నిర్ణయానికి అత్యంత కీలకం. ఈ నివేదికలు, వీటి సిఫార్సులు లేకుండా 42% బీసీ రిజర్వేషన్ల అమలు బలహీనపడే అవకాశం ఉంది. కాబట్టి, ఈ నివేదికలను అధికారికంగా ఆమోదించి, వాటి ఆధారంగా ప్రభుత్వం న్యాయపరమైన, గణాంకపూర్వక, పరిమాణాత్మక అధ్యయనాన్ని చేపట్టి అమలు చేయాలి. ప్రభుత్వం ఈ కమిటీల నివేదికలను పూర్తిగా స్వీకరించి, అమలు చేయాలని డా. వకుళాభరణం కోరారు.

**రాహుల్ గాంధీకి విజ్ఞప్తి**

రాహుల్ గాంధీ 42% బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన సలహాలు అందించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, కేవలం కేంద్ర ప్రభుత్వంపై నెపం వేసి సరిపెట్టుకోవడం కాకుండా, స్పష్టమైన రాజకీయ ఆచరణతో రిజర్వేషన్ల అమలు జరిగేలా చూడాలని డా. వకుళాభరణం విజ్ఞప్తి చేశారు. అప్పుడే తెలంగాణ మరియు దేశంలోని బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచుతాయి అని ఆయన గమనించారని పేర్కొన్నారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



జగదేవపూర్ మండలం, మార్చి ,27,(నగర నిజం): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు తమ పంటలు తామే కాల్చుకునే పరిస్థితి వచ్చిందని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. హామీల పేరుతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని కనకయ్య ఫైరయ్యారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నాప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిప డ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్థుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారనిఅన్నారు. గజ్వేల్ కి రైలు, రేక్ పాయింట్, అద్వితీయమైన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్, నాలుగు వరసల రోడ్లు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, పాండవులచెరువు, హార్టీకల్చర్ మరియు అగ్రికల్చరల్ యూనివర్శిటీ, గజ్వేల్ రింగురోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే వేలకోట్లతో కేసీఆర్ గజ్వేల్ ని అభివృద్ధి చేశారన్నారు. కానీకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లోప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లోఒక్కరూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగర్ భునిర్వాసితులకు రూ.1260కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఒక 5 నుంచి 10శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకురూ.200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపోతుందని అన్నారు. ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితులపక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని ప్రశ్నించారు. నిజమైతే అధికారంలోఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. "హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు అనుమతించడం లేదు. పోలీసులు ఆశా కార్యకర్తలను సొమ్మసిల్లేలా కొట్టారు. గతంలో సర్వశిక్షా సిబ్బంది సమ్మెను సర్కార్ అణిచివేసింది. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసింది. మాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లే ఎక్కువ. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న వారు పైడబ్బులు చెల్లిస్తే, మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆరునెలలైనా వారికి మాఫీ చేయడం లేదు. దేవుళ్లమీద ఒట్టుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లు, నిరుద్యోగులు, రైతులు ఆసరా పింఛనుదారులు దగాపడ్డారు. ఈ విషయమై అసెంబ్లీలో అడిగితే ప్రతిదాడులు చేస్తున్నారు తప్పితే సమాధానాలు ఇవ్వడం లేదు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తేశారు. రుణమాఫీ, రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి" అని చెప్పారు,"వానాకాలం రైతుభరోసా ఎగ్గొట్టారు. యాసంగికి ఊరించి, ఊరించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.14 వేల కోట్ల బిల్లులు ఇచ్చారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు! 25వ తేదీ వచ్చినా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం... రూ.20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో, రూ.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రూ.7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తోంది? ఫ్యూచర్ సిటీ పేరు మీద సీఎం అత్తగారి గ్రామమైన ఆమనగల్లుకు రూ.5వేల కోట్లతో 10 లేన్ల రోడ్డు ఎలా వేస్తున్నారు? సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతాం. రైతుల పక్షాన నిలదీస్తూనే ఉంటాం" అని కనకయ్య స్పష్టం చేశారు.

# మంత్రివర్గ విస్తరణ లో మాదిగలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ఉప కులాలకు రాష్ట్ర కార్పొరేషన్లు తక్షణమే ఏర్పాటు చెయ్యాలి



ఖమ్మం: మార్చి 27, ( నగర నిజం బ్యూరో ):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేసిన. తెలంగాణ మాదిగలదండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ మంత్రివర్గ విస్తరణ లో మాదిగలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ఉప కులాలకు రాష్ట్ర కార్పొరేషన్లు తక్షణమే ఏర్పాటు చెయ్యాలనితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన. తెలంగాణ మాదిగలదండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ విజ్ఞప్తి చేశారు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసి రాష్ట్ర కమిటీముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాదిగలకు దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మా వాటా మాకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రావు సతీష్ సమ్మయ్య కృష్ణ దండు మేరీ బాలకృష్ణ భగత్ జన్ను తేజ సాగర్ మధు తదితరులు పాల్గొన్నా హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ విజ్ఞప్తి చేశారు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసి రాష్ట్ర కమిటీముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాదిగలకు దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మా వాటా మాకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రావు సతీష్ సమ్మయ్య కృష్ణ దండు మేరీ బాలకృష్ణ భగత్ జన్ను తేజ సాగర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి మెమొరాండం అందిస్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎస్టి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుగులోత్ రాజేష్ నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్.



ఖమ్మం : మార్చి 27, ( నగర నిజం బ్యూరో ):ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏన్కూర్ మార్కెట్ పరిధి సబ్ యార్డ్ జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ నందు, ఖమ్మం జిల్లా మార్కెట్ అధికారి డి ఎం ఓ పర్యవేక్షణలో అవినీతికి పాల్పడి , ఏజెన్సీ ఏరియా 1/70 యాక్ట్ , పి ఇ ఎస్ ఏ - 1996 యాక్ట్ లు అమలులో వున్న ఏజెన్సీ పరిధిలో గిరిజనేతరుల భూమిని ప్రత్తి కొనుగోలు కేంద్రానికి వినియోగించడం గిరిజన చట్టాల ప్రకారం నిషేధం . అయినప్పటికీ సదరు గిరిజనేతరుల భూమిని ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా కౌలుకు అగ్రిమెంటు చేసుకుని , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేక్కులకు బదులుగా నగదు చెల్లింపుద్వారా అడ్వాన్సు పేమెంట్ చేసినట్లు అగ్రిమెంటు వ్రాసుకొని సదరు కౌలు ఒప్పందాన్ని చూపుతూ ఏన్కూర్ మార్కెట్ కార్యదర్శి మరియు డి యం ఓ ఖమ్మం లైసెన్స్ పొందిన గిరిజనేతరులైన దళారులతో చేతులు కలిపి వారు ఇచ్చే కాసులకు ఆశపడి కొన్ని పత్తి లారీ లోడ్ లకు చెస్ కట్టించుకోకుండా రైతు నుండి డీలర్లు పత్తి కొనుగోలు చేసినట్లు చూపిస్తూ వేరే రాష్ట్రాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు . కావున సదరు అధికారుల అవినీతి పై సమగ్రమైన విచారణ చేయించి , శాఖాపరమైన చర్యలు తీసుకోగలరని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య పంతుల్య నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశాల్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బానోత్ నందు నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 27, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా ,ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ కి చెందిన బషీర్ ఇటీవల దాడి లో గాయాలై ఖమ్మం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేయించుకొని వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారినీ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని ఎవ్వరికీ బయపడొద్దు అని వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దాడి చేసిన వారి పై పోలీస్ అధికారులను కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతానన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,వెంకట్రావు ఖాజా మియా హుస్సేన్ శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధన 377 కింద కిడ్నీ మందులపై సుంఖాలు తగ్గించాలి

## పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ ఈటల రాజేందర్



న్యూ ఢిల్లీ మార్చి 27 (నగరనిజం న్యూస్ )ప్రాణాలను రక్షించే.. కిడ్నీ ఫెయిల్యూర్ థెరపీలు మరియు మందులపై కస్టమ్స్ డ్యూటీ మరియు ప్రభుత్వ పన్నుల మినహాయింపు ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి అంశాన్ని పార్లమెంట్ లో ప్రస్తావించారు. కిడ్నీ ఫెయిల్యూర్ అనేది ప్రాణాంతకమైన పరిస్థితి. దీనికి దీర్ఘకాలిక చికిత్స, డయాలసిస్ మరియు కిడ్నీ మార్పిడి అవసరం. డయాలసిస్ యంత్రాలు, కిడ్నీ మార్పిడి ఔషధాల అధిక ధరల కారణంగా భారతదేశంలోని చాలా మంది రోగులు అవసరమైన చికిత్సలను పొందలేకపోతున్నారు . ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు . ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి జాతీయ డయాలసిస్ ప్రోగ్రామ్ (%ూవీచీణూ%) ద్వారా కిడ్నీ రోగులకు జీవితకాల డయాలసిస్ మరియు కిడ్నీ మార్పిడి సేవలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోందని తెలుసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. వివిధ రాష్ట్ర కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు డయాలసిస్ మరియు మార్పిడితో కిడ్నీ రోగులకు కూడా సహాయం చేస్తున్నాయి కానీ ఈ స్కీములకు అర్హత లేని రోగులు డబ్బులు జేబులోంచి చెల్లిస్తున్నారాణి సభ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దృష్టీ తీసుక వెళ్లారు. దీని వలన కుటుంబాలు భరించలేని ఖర్చులను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ పన్నులు, కస్టమ్స్ సుంకాల అదనపు భారం రోగులు, వారి కుటుంబాలపై ఆర్థిక కష్టాలను మరింత పెంచుతుంది. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న రోగులను ఆదుకోవడానికి ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని మీ ద్వారా నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల పిఆర్సి బకాయిలు చెల్లించండి



న్యూ ఢిల్లి మార్చి 27 (నగరనిజం న్యూస్ ) వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల పిఆర్సి బకాయిలు చెల్లించాలని ఎంపీలు ఈటల రాజేందర్, గూడెం నగేష్, విశ్వేశ్వర రెడ్డిలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ ను కలిసిన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల పిఆర్‌యస్ బకాయిల సమస్యలపై వినతిపత్రం అందించారు.

# కొండపాక ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎమ్మార్వో, ఎంపీడీవోను,సన్మానించిన కార్యక్రమం





కొండపాక మండలం, మార్చి, 27,(నగర నిజం): ఆత్మ కమిటీ డైరెక్టర్ లు వాళ్ళు కొండపాక మండలం ఆత్మ కమిటీ డైరెక్టర్లు పబొజు వీరబ్రహ్మం ఆకారం సరోజ, దుంపలపల్లి శ్రావణ్ గజ్వేల్ ఆత్మ కమిటీ భవనంలో పదవి బాధ్యత స్వీకరించిన సందర్భంగా ఈరోజు ఆత్మ కమిటీ డైరెక్టర్లు వాళ్లు కొండపాక ఎమ్మార్వో దిలీప్, అలాగే మండల ఎంపీడీవో వెంకయశ్వర్ల లను మర్యాదపూర్వకంగా శాలువలతో సన్మానించి గౌరవించడం జరిగింది, అధికారులు మాట్లాడుతూ ఇకనుంచి ఈ ముగ్గురు డైరెక్టర్లను ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వాళ్లకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ(ఎస్సీ సెల్) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్, సిద్దిపేట డిసిసి ఉపాధ్యక్షులు అనంతుల శ్రీకృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు ఎర్పుల మల్లేశం, ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ రావు, నాగరాజు, బ్రాహ్మం,రాజయ్య గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే అందరూ పన్నులు చెల్లించాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్రెడ్డి



మొయినాబాద్, మార్చ్ 27(నగర నిజం):ప్రభుత్వ పరంగా మున్సిపాలిటీలతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆస్తిపన్నులు చెల్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త జైపాల్ రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మున్సిపాలిటీ గ్రామాల్లో అధికారులు చేపడుతున్న ఆస్తిపన్నులు విధిగా నిర్వహిస్తున్నారని అధికారులకు సహకరిస్తు పన్నులు చెల్లించాలని కోరారు. అభివృద్ధిలో భాగంగా పన్నులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ అధికారి జమిల్ అహ్మద్, బిల్ కలెక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,27,(నగర నిజం): న్యూఢిల్లీలోని అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ ,మాజీ పార్లమెంట్ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ ను కలిసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,ఈ సమావేశం లో పాల్గొనీ పార్టీ పరిస్థితిని చర్చించారు, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారు మరియు రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాన్ని జిల్లా అంతటా గ్రామాలలో పాదయాత్రలు (పాదయాత్రలు) ద్వారా ప్రజలకు వివరించి విజయవంతం చేయాలని కూడా వారు పేర్కొన్నారు.

# పీర్జాదిగూడ పలు డివిజన్లలో పర్యటించిన మాజీ మేయర్ అమర్‌సింగ్



మేడిపల్లి,మార్చ్27(నగరనిజం):పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని15,19 డివిజన్లలోగురువారం రోడ్ వర్క్ పనులను ప్రారంభించడంజరిగింది.ఈకార్యక్రమంలోమాజీ మేయర్ అమర్ సింగ్,మాజీకార్పొరేటర్లుసుభాష్ నాయక్,బండారి మంజుల రవీందర్, సీనియర్ నాయకులు అలువాల దేవేందర్ గౌడ్,ఆకులమధుకర్, రాంరెడ్డి,ప్రశాంత్ కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.ఈసందర్భంగావారంతారోడ్డుఅభివృద్ధి పనుల ప్రాముఖ్యతను వివరించడంతోపాటు, ప్రజలసౌకర్యంకోసం చేపడుతున్నఅభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు.కాలనీవాసులుకు,రోడ్డు పనులను వేగంగా పూర్తిచేసిప్రజలకువీలయినంత తొందరగా అందుబాటులోకి తేవాలని కోరారు.



# మసీదు గూడెంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయం దరఖాస్తు సేకరణ



చౌటుప్పల్ మార్చ్ 27 (నగరనిజం) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో మసీదుగూడెం బిజెపి ఇంచార్జ్ తేలుకుంట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని మసీదు గూడెంలో గ్రామంలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000 ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రజల నుండి ప్రజాభిప్రాయం దరఖాస్తు సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇట్టి దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు ఆర్డీవో జిల్లా కలెక్టర్ అందజేస్తామని తెలిపారు.6 గ్యారంటీల పథకాలు అమలు చేసేవరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్,కట్ట కృష్ణ, కాయితి ముత్యాలు, దేవరకొండ సైదా చారి, తెలుకుంట్ల శ్రీకాంత్,దిండు భాస్కర్,వినయ్ రెడ్డి,కొండూరు వికాస్,మోర నాగేష్, మేకల మల్లారెడ్డి, వాకిటి శివా రెడ్డి, ధర్మరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజిప నిధులతో సిసి రోడ్ల నిర్మాణం



• బిజెపి జిల్లా నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి.

హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్ నగర నిజం ప్రతినిధి ప్రతినిధి మార్చి 27.హవేలీ ఘన్పూర్ మండలం వాడి గ్రామంలో మెదక్ పార్లమెంటు సభ్యుడు శ్రీ మాధవనేని శ్రీరఘునందన్ రావు ఎన్ఆర్ఈజీఏ కింద ఇచ్చినటువంటి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది బిజెపి జిల్లా నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి బిజెపి వాడిబూత్ అధ్యక్షుడు ఇమ్మడి కిష్టయ్య కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది ఇట్టి నిధులు మంజూరు చేసినందుకు మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారికి కృతజ్ఞత తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బూత్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రెడ్డి మండల నాయకులు బక్కంగారి సాయిలు కర్రనిబీరయ్య గ్రామస్తులు యూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మెదక్ జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సమావేశము



హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్ నగర నిజం ప్రతినిధి మార్చి 27.గురువారం రోజు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ గారి అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశము జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ గారు జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ గారు గారు, డిఎస్పీలు వెంకటరెడ్డి , ప్రసన్నకుమార్ లు, మెదక్, తూప్రాన్ ఆర్డీవోలు, షెడ్యూల్డ్ క్యాస్ట్ జిల్లా అధికారి శశికళ గారు, గిరిజన శాఖ జిల్లా అధికారి నీలిమా మరియు జిల్లా అధికారులు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు వంగరి కైలాస్ పాతూర్ రాజు మహేందర్ ప్రసాద్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు ఈ సమావేశంలో జిల్లాలో జరుగుతున్న అట్రాసిటీ కేసుల వివరాలు వాటి పురోగతి మరియు తీసుకోవలసిన చర్యల గురించి కమిటీలో విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ఈ సమావేశంలో కార్యక్రమం యొక్క దిశ నిర్దేశం గురించి జిల్లా కలెక్టర్ గారూ ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

# మెదక్ మున్సిపల్ చైర్మన్ రాజకీయ రిజర్వేషన్లు ఎస్సీలకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు.



హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్ నగర నిజం ప్రతినిధి మార్చి 27.మెదక్ మున్సిపల్ చైర్మన్ గత 1952 నుండి ప్రత్యేకంగా ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించలేదని అన్నారు ఎస్సీ ప్రజల జనాభా ప్రాతినిథ్యం ప్రకారం రాబోయే మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నాటికి ప్రత్యేకంగా ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఉద్దేశపూరంగా కుట్రపూరితంగా వారి జనాల ఆధారంగా ఎస్సీలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదన్నారు. ఇకనైనా మున్సిపల్ చైర్మన్ ఎస్సీలకు కేటాయించకుంటే. తీవ్రస్థాయిలో ఎస్సీలు ఎదుగుదలకు. నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు మెదక్ జిల్లా కేంద్రంలో. అంబేద్కర్ భవనం.తక్షణమే నిర్మించాలని. మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద దళిత సంఘాల నాయకుల నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్. జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తరగల్ల బాలరాజ్ నాయకులు మాట్లాడుతూ అన్ని కుల వర్గాల సంఘాలకు సామూహిక. భవనాలు. నిర్మాణ పనులు. ఇంకా కొనసాగించడం లేదన్నారు జిల్లా కేంద్రం ఏర్పడి జిల్లా స్థాయిలో అన్ని భవనాలు ఏర్పడినప్పటికీ కూడా. కానిది కేవలం మహనీయుల అంబేద్కర్ భవనం.. ఇంతవరకు. నిర్మాణ కార్యచరణ. పనులను ప్రజల కార్యక్రమాల కొరకు. చేపట్టకపోవడం దురదృష్టమని అన్నారు. 10 సంవత్సరాలుగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనం తక్షణమే. నిర్మాణ పనులు చేపట్టాలని. జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులకు. వివక్షతతో నిర్లక్ష్యానికి తగిన కారణాలు. కలెక్టర్ గారికి వివరించారు ఎమ్మార్పీఎస్ ఇతర దళిత సంఘాల ఐక్య కార్య చరణ సమితి నాయకులు వివరించి చెప్పారు మరియు ఎస్సీ నిరుద్యోగులకు సంబంధించిన మెదక్ మున్సిపల్ ఎస్సీ రిజర్వేషన్ల దుకాణాలు. పటేల్ కుంటలో గల. 67. దుకాణాలు వ్యాపార నిమిత్తం కొరకు . టెండర్ల నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాచం బచ్చయ్య అనే వ్యక్తికి ఎస్సీలకు సంబంధించిన 15.. అక్రమ దుకాణాలను. అన్యాయంగా 47 సంవత్సరాలుగా అనుభవిస్తున్నాడని వెంటనే ఆయన నుండి. రద్దుచేసి. మున్సిపల్ అధికారులు సాధన పంచుకోవాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ గారు. నిరుద్యోగ దుకాణాలపై. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మడిపడ్డారు..అలాగే. మెదక్ వెల్కమ్ బోర్డు రాందాస్ చౌరస్తా. హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో . మహనీయుల విగ్రహాలను . యధావిధిగా రెండు అంబేద్కర్ విగ్రహాలు జగ్జీవన్ రావ్ విగ్రహాల పునర ప్రతిష్టించాలని కోరారు.. పది సంవత్సరాల అవుతున్న. విగ్రహాలను ఎక్కడి అక్కడే అధికారికంగా ప్రతిష్టించాలని. పలువురు నాయకులు.డిమాండ్ చేశారు.విగ్రహాలను వచ్చేనెల ఏప్రిల్ లో మహనీయుల జయంతిలోపే .ప్రతిష్టాపనలు చేయకుంటే.దళిత సంఘాల ఆధ్వర్యంలో.మెదక్ జిల్లాలో పెద్ద ఎత్తున. ఆందోళనలు చేపడతామని. కలెక్టరేట్ కార్యాలయం ఫిర్యాదులో పేర్కొన్నారు.. దళిత ఎస్సి. సామాజిక ప్రయోజనాల పట్ల రాజ్యాంగ హక్కులను .జిల్లా యంత్రాంగం. అవహేళన పరుస్తుందని అన్నారు...తక్షణమే. గత ప్రస్తుత ఫిర్యాదులపై. అలసత్వం వీడి విగ్రహాలను. అంబేద్కర్ భవన నిర్మాణ. పెండింగ్ లో ఉన్నటువంటిని గుర్తించి నూతన పనులను. బాధ్యత భారంగా నిర్మాణాలను నెరవేర్చాలని.అన్నారు.. ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్తరుగళ్ల బాలరాజ్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు ఉషన్న గళ్ళ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిశెట్టి రవి మాదిగ, మెదక్ మండల అధ్యక్షులు మాల మహానాడు సంఘం నాయకులు సంజీవులు చెవిటి గట్టయ్య సంజీవులు మెదక్ పట్టణ నాయకులు గోవర్ధన్ పెంటయ్య ప్రభాకర్ జిల్లా దళిత సంఘాల సీనియర్ గోపాల్ సురేష్ దండోల సామేలు నాయకులు పాతూరి రాజు ముస్కూరి వెంకట్ ప్రభాకర్ టి.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శీను మెదక్ జిల్లా కార్యదర్శి సంజీవులు జిల్లా కోశాధికారి కొలుపుల రత్న కుమార్ సుమన్ యేసు రత్నం. దుర్గా పతి %దీప్రా% నాయకులు అప్పాచిపల్లి సురేష్, చంద్రం, మాలల హక్కుల సాధన సమితి నాయకులు మల్లేశం.ఎల్లం నర్సింలు చంద్రయ్య.సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకం-

## జిల్లా విద్యాధికారి సుసిందర్రావు-

- 16 సంవత్సరాలుగా పని చేసిన ఎంఈవో వెంకటయ్య పదవీ విరమణలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీలు




మొయినాబాద్, మార్చ్ 27( నగర నిజం):విద్యాభివృద్ధిలో అన్ని పాఠశాలలను సమానత్వం చేస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం 15 సంవత్సరాలుగా కృషి చేసిన రంగారెడ్డి జిల్లాలోనిఆయా మండలాల విద్యాధికారి అయిన వెంకటయ్య పదవీ విరమణ విద్యాభివృద్ధిలో ఆదర్శ అని జిల్లా విద్యాధికారి సుసిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎఫ్ అధ్యక్షులు యూ. పోచయ్యలు పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల పి.వి. కన్వెన్షన్ హాల్లో మండల విద్యాధికారి వెంకటయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎఫ్ అధ్యక్షులు పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి సుశిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీలు సుధాకర్రెడ్డి, కె. జనార్ధన్రెడ్డిలతో పాటు రాష్ట్ర గెజిస్టెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు హిమాయత్నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులుగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో వెంకటయ్య దంపతులను సన్మానించారు. ముందుగా మాజీ ఎమ్మెల్సీలు జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించి సరస్వతీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి సుశిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు మాట్లాడుతూ విద్య అభివృద్ధిలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి వెంకటయ్య అని తెలిపారు. మొయినాబాద్ మండలంలో 15 సంవత్సరాలుగా విద్యాధికారిగా పని చేస్తు రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ తో పాటు రాజేంద్రనగర్, గండిపేట్, శేరిలింగంపల్లి మండలాలలో విద్యాధికారిగా పని అందరితో పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి అని కొనియాడారు. వెంకటయ్య విద్యాభివృద్ధిలో చేసిన సేవలు ప్రభుత్వ, ప్రైవేటు అన్ని విద్యా సంస్థలు ఆయనను గుర్తించి పూలు, శాలువాలతో కుటుంబ సభ్యులను సన్మానించడం అందరిని సంతోసి, పజేశారని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షురాలు మంజులరవియాదవ్ల మాట్లాడుతూ వెంకటయ్య సేవలు అంతాఇంతా కాదని కొనియాడారు. 15 సంవత్సరాల పాటు అజీజ్నగర్, కనకమామిడి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతూ మండల విద్యాధికారిగా సేవలు అందించి ఆయా మండలాలలో ఇన్చార్జీగా పని చేయడం ఆయన ఓపిక అని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూ. పోచయ్య, రవియాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, రేణుకఅరుణ్ కుమార్, చెన్నయ్య, రాంచంద్రయ్య, సత్య నారాయణ రెడ్డి, నరేందర్,కొత్త మాణిర్రెడ్డి, భాస్కర్రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, అంజయ్యగౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకం

- జిల్లా విద్యాధికారి సుసిందర్రావు
- 16 సంవత్సరాలుగా పని చేసిన ఎంఈవో వెంకటయ్య పదవీ విరమణ పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్సీలు





మొయినాబాద్ మార్చ్ 27 (నగర నిజం) : విద్యాభివృద్ధిలో అన్ని పాఠశాలలను సమానత్వం చేస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం 15 సంవత్సరాలుగా కృషి చేసిన రంగారెడ్డి జిల్లాలోనిఆయా మండలాల విద్యాధికారి అయిన వెంకటయ్య పదవీ విరమణ విద్యాభివృద్ధిలో ఆదర్శ అని జిల్లా విద్యాధికారి సుసిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎఫ్ అధ్యక్షులు యూ. పోచయ్యలు పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల పి.వి. కన్వెన్షన్ హాల్లో మండల విద్యాధికారి వెంకటయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎఫ్ అధ్యక్షులు పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి సుశిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీలు సుధాకర్రెడ్డి, కె. జనార్ధన్రెడ్డిలతో పాటు రాష్ట్ర గెజిస్టెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు హిమాయత్నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులుగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో వెంకటయ్య దంపతులను సన్మానించారు. ముందుగా మాజీ ఎమ్మెల్సీలు జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించి సరస్వతీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి సుశిందర్రావు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు మాట్లాడుతూ విద్య అభివృద్ధిలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి వెంకటయ్య అని తెలిపారు. మొయినాబాద్ మండలంలో 15 సంవత్సరాలుగా విద్యాధికారిగా పని చేస్తు రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ తో పాటు రాజేంద్రనగర్, గండిపేట్, శేరిలింగంపల్లి మండలాలలో విద్యాధికారిగా పని అందరితో పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి అని కొనియాడారు. వెంకటయ్య విద్యాభివృద్ధిలో చేసిన సేవలు ప్రభుత్వ, ప్రైవేటు అన్ని విద్యా సంస్థలు ఆయనను గుర్తించి పూలు, శాలువాలతో కుటుంబ సభ్యులను సన్మానించడం అందరిని సంతోసి, పజేశారని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షురాలు మంజులరవియాదవ్ల మాట్లాడుతూ వెంకటయ్య సేవలు అంతాఇంతా కాదని కొనియాడారు. 15 సంవత్సరాల పాటు అజీజ్నగర్, కనకమామిడి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతూ మండల విద్యాధికారిగా సేవలు అందించి ఆయా మండలాలలో ఇన్చార్జీగా పని చేయడం ఆయన ఓపిక అని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూ. పోచయ్య, రవియాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, రేణుకఅరుణ్కుమార్, చెన్నయ్య, రాంచంద్రయ్య, కొత్త మాణిక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, అంజయ్యగౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఆయా పార్టీల

# స్మశానంలో హోర్డింగులా.....

## - హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆగ్రహం-

- గొల్లపల్లి రోడ్డుతో పాటు శంషాబాద్ లో ప్రభుత్వ స్థలాల్లో హోర్డింగుల ఏర్పాటు పై రంగనాథ్ సీరియస్
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుకు ఆదేశం





రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ప్రభుత్వ స్థలాలతో పాటు ఏకంగా స్మశానవాటికల్లోహోర్డింగుల ఏర్పాటుపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా స్మశాన వాటికల్లో హోర్డింగులు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను ఆదేశించారు హైడ్రా కమీషనర్ రంగనాథ్. గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీలో పర్యటించిన కమీషనర్ రంగనాథ్.... గొల్లపల్లి రోడ్డుతో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల ప్రభుత్వ స్థలాలు, స్మశాన వాటికల్లో హోర్డింగులు ఏర్పాటు చేయడంపై రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా అందునా స్మశాన వాటికల్లో హోర్డింగులు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలతో పాటు, స్మశాల వాటికల్లో హోర్డింగులు ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రంగనాథ్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను ఆదేశించారు.మున్సిపాలిటీకి టాక్స్ చెల్లించినంత మాత్రాన హోర్డింగులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా మెలుహా ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే




మొయినాబాద్ మార్చ్ 27 (నగర నిజం)రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని గల మేలుహా ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ స్కూళ్లలో మరోసారి ప్రధాన శీర్షికల్లో నిలిచింది. కామర్స్ మరియు ఐబి సహా వివిధ విభాగాల ఇంటర్మీడియట్ విద్యార్థుల గ్రాజుయేషన్ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో విశేషంగా అలరించింది. వారి ప్రతిభను, విజయాలను ప్రదర్శిస్తూ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ మెలుహా ఇంటర్నేషనల్ స్కూల్ నూతన మరియు ప్రగతిశీల విద్యను 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యను అందిస్తూ, ఒక ప్రఖ్యాత విద్యాసంస్థగా ఎదుగుతోందని అన్నారు. అత్యుత్తమ విద్యను అందించడానికి కట్టుబడి ఉన్న ఈ సంస్థ, సమగ్రమైన మరియు భవిష్యత్‌కు సిద్ధమైన విద్యా విధానాన్ని అందిస్తూ తన ప్రత్యేకతను నిరూపించుకుందని అన్నారు... విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి యావత్ క్రైస్తవ సమాజానికి తీరని లోటు

- ఆయన ఆత్మకు శాంతి కలగాలి, దోషులకు సరైన శిక్ష పడాలి అని హైదరాబాద్ బైబిల్ మిషన్ సీనియర్ పాస్టర్ రెవ డా టి ఆర్ దాస్ బాబు పిలుపునిచ్చారు.



రాజమండ్రి/నగర నిజం : పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించి సరైన న్యాయం చేయాలని క్రైస్తవ సంఘాలు కోరుతున్నప్పటికీ మొదటగా ఆయన గురించి అందరికి తెలియాల్సి ఉంది. ఆయన ఒక నిరాడంబరమైన మనిషి, వాక్యాన్ని అర్థం చేసుకొని సరైన దిశగా దానిని ప్రెసెంట్ చేయడం ఒక్క పగడాల ప్రవీణ్ కుమార్ కే సాధ్యం. న్యాయం గురించి పోరాడిన ప్రతిసారి ఒక ఊచ కోత జరుగుతుంది. ఆనాడు ఏసుప్రభువుకి ఆ తర్వాత ఎంతోమందికి జరిగింది. ఆయనకు రెండు సాఫ్ట్వేర్ కంపెనీలు ఉన్నాయి. అందులో వాచ్మెన్ నుండి మేనేజర్ వరకు అందరికీ ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాకుండా అందరూ సమానంగా పరిగణించబడి పని చేస్తారు. అందరికీ తెలియని విషయం ఏంటంటే కరోనా సమయంలో 18 బస్సులు పెట్టి తన దాతృత్వాన్ని చాటారు. కానీ ఆ విషయం ఎవరికీ తెలియదు ఎందుకంటే ఆయనకు పబ్లిసిటీ అనేది ఇష్టం ఉండదు. ఎంతోమంది అనాథ పిల్లలను దత్తత తీసుకొని ఉన్నత చదువులు చెప్పించి ఒక ప్రయోజకుడు అయిన తర్వాత వాళ్ళ కుటుంబాలకు వారిని మళ్ళీ పంపుతారు. ఇలా ఎంతోమందిని తాను అక్కున చేర్చుకుని వారికీ మంచి జీవితానందించాడు. ఆయన క్రైస్తవులకు ఒక ఆదర్శం, ఆయన బాటలో అందరు నడవాలి. ఈరోజు తెలుగు రాష్ట్రాలలో అటు రాజమండ్రి లో ఇటు హైదరాబాద్ లొ లక్ష మందికి పైగా ప్రవీణ్ కుమార్ మృతి పట్ల క్రైస్తవులు, క్రైస్తవ సంఘాలు రోడ్లపై కొచ్చి ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేస్తున్నారంటే అయన ఎంత గొప్పవాడు అనేది అర్థం అవుతుంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, దోషులకు సరైన శిక్ష పడాలని అందరు ప్రార్థనలు చేయాలి అని, బ్రదర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి రెవ డా టి ఆర్ దాస్ బాబు బైబిల్ మిషన్ హైదరాబాద్ పక్షముగా మరియు రెవ. కృపా విల్సన్ శ్రీమతి నిస్సి నిహారిక రాజమండ్రి పక్షముగా వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ నందు ప్రవీణ్ గారి భౌతిక కాయం ను అలాగే భూస్థాపన కార్యక్రమం లో బైబిల్ మిషన్ సంఘ సభ్యులు ఏలీయా, షాలేం రాజు, సువిశేష్, నవజీవన్, సుదర్శన్, జయరాణి, ఎస్తేర్, హెప్సి, ఇంకా అనేకులు పాల్గొన్నారు.

# సీఎం సెక్యూరిటీ ఆఫీసర్ ఇదంతా చేయించాడు భూ యజమానుల ఆరోపణలు



బడంగ్పేట్ మార్చి 27 (నగరనిజం) హైడ్రా అధికారి తిరుమలేష్, అల్మాస్ గూడ బోయపల్లి ఎన్ క్లవ్ కాలనీ కి సంబంధించిన కొంత మంది డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారుల ఒత్తిడి తో ఈరోజు తన సొంత భూమిలో హైడ్రాధికారులు జులుం ప్రదర్శించారని భూ యజమానులు బోయపల్లి శేఖర్ రెడ్డి,ఇతరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా అధికారలు వ్యవహరించారని,కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించారు అని హైడ్రాధికారుల పై మండిపడ్డారు. కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయడం లేదని హైడ్రాధికారుల పై ఆరోపణలు చేశారు.అల్మాస్ గూడ లో అక్రమాలు జరుగుతున్న హైడ్రా అధికారులు కన్నెత్తి చూడడం లేదని శేఖర్ రెడ్డి అన్నారు.సీఎం సెక్యూరిటీ ఇన్చార్జి జనార్దన్ రెడ్డి, ఇతర డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి అధికారుల సింపతితో హైడ్రా అధికారులు అన్యాయం చేసి వెళ్లారని ఆవేదన చెందారు. హైడ్రా అధికారులు,అధికారాలను దుర్వినియోగం చేసి వ్యక్తులను వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇచ్చిన నోటీసులలో సర్వే నెంబర్లు తప్పుగా ఉన్నాయని వాటికి ఇలా స్పందిస్తామని బోయపల్లి శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. హైడ్రా అధికారులు పార్కు స్థలమని పాతిపెట్టిన బోర్డు వారికి సరైన హద్దులు కూడా తెలవని మండిపడ్డారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE


నగరనిజం

28 శుక్రవారం,మార్చి,2025

# -చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి

## - -శ్రీరాములు అందెల-

• పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి - శ్రీరాములు అందెల




బడంగ్పేట్ మార్చ్ 27 నగరనిజం మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ గారు, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి గారు హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, కాశిరాం యాదవ్ జగన్ ముదిరాజ్ సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రిని కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ అసెంబ్లీలో గురువారం సాయంత్రం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోహెడలో ఏర్పాటు చేయబోయే నూతన సమీకృత మార్కెట్ గురించి ముఖ్యమంత్రితో చర్చించారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత ఉన్నత అధికారులను పిలిపించి, మార్కెట్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే, త్వరలోనే ప్రాజెక్ట్‌పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కోహెడలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, సీఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు కానుకల పంపిణీ





హైదరాబాద్ / నగరనిజం : మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. జిల్లెలగూడ మాజీ గ్రామపంచాయతీ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు (ఎంపీటీసీ) ఎనుగుల అనిత యాదవ్ సౌజన్యంతో, వారి స్వంత ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లెలగూడ 16వ వార్డు డివిజన్ పాశ్ కాలనీ మసీదు వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఉప మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్, సిద్దాల పద్మా అంజయ్య, మాజీ సహ కాప్షన్ సభ్యులు రజాక్, మాజీ దేవాలయ నిర్వాహణ మండలి సభ్యులు మేకల యాదగిరి, బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వర్ చారి, పోటీ చేసిన కార్పొరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి గీత, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ జాటవత్ శ్రీనివాస్ నాయక్, మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునిత, మహిళా నాయకురాలు నిర్మలా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సామాజిక మాధ్యమ విభాగానికి చెందిన వీరు రెడ్డి, నాయకులు దండు మహేందర్, మామిడి సుదర్శన్ రెడ్డి, బలరామ్, సత్యం, వెంకటేశ్ కుర్మ పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు మహ్మద్ అలీ, గుంషావలి, గులామ్ మహ్మద్, మాహీద్, బషీరాబి, శాయరా తదితరులు హాజరై, రంజాన్ కానుకలను అందుకున్న ముస్లిం సోదరులు, సోదరీమణులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రంజాన్ సందర్భంగా 200 మంది మహిళలకు చీరల పంపిణీ



హైదరాబాద్ / నగరనిజం : రంజాన్ సందర్భంగా కందికంటి శంకరయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ గౌడ సంక్షేమ సంఘం భవనంలో 200 మంది పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ డైరెక్టర్ బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, మాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేరా బాలకిషన్, కందికంటి శంకరయ్య గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కందికంటి శ్రీధర్ గౌడ్, కందికంటి రాజు గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్, మహ్మద్ ఖాజా బాయ్, మహ్మద్ గౌస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా అప్స ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు






సికింద్రాబాద్/నగరనిజం: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని కమ్యూనిటీ హాల్లో అప్స ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతా దయాకర్ హాజరై, మహిళల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా గీతా దయాకర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అపూర్వమని, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ విజయాలను సాధిస్తున్నారని, వారికి ప్రోత్సాహం అందించడం అందరి బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో అప్స కోఆర్డినేటర్ మంజుల, బస్తీలోని సీబీవోలు, ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి బసవరాజు, ఎఫ్ఏ మల్లిక్, ఇందిరా, అంగన్వాడి టీచర్లు బాలమని, లక్ష్మీబాయి, జయలక్ష్మి, భాగ్య, గోదావరి, సంతోషమ్మ, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సాధికారత, వారి హక్కులు, సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. బస్తీలోని మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బొడ్డుపల్లి కృష్ణ ఘన నివాళి




నాగోల్/నగర నిజం : సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం, ఎస్.ఎ దాంగే భవన్లో ప్రజల మనిషి, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ పార్లమెంటు మాజీ సభ్యులు, బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతిని ఉడుత్తల మల్లేష్ అధ్యక్షతన గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల రాష్ట్ర సబ్ కమిటీ సభ్యులు, సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి, విద్యాభ్యాసం కొరకు ఆనాడు స్వచ్ఛందంగా పాఠశాలలు ఏర్పాటు చేసి, యువతరానికి విద్యా జ్ఞానాన్ని అందించారు. దేశ్ముకులకు రజాకారులకు, భూస్వాములకు, వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాలుగోన్నారు. ప్రత్యక్షంగా పోరాటాలకు సంఘాలను స్థాపించి, నిజాం ముష్కరుల మీద ఎన్నో దాడులకు నాయకత్వం వహించిన, వీర యోధుడు ధర్మబిక్షం అని కొనియాడారు. బాంచన్ నీ కాలుమొక్త అనే తెలంగాణ మట్టి మనుషులకు బందుకులు, గుతపాలు పట్టించి భూమి కొరకు బుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు నిజం రాజరికన్ని అంతమంచడంలో కీలక పాత్ర పోషించిన మహాయోధుడు. ఆయన స్వాతంత్రానంతరం కూడా బడుగు బలహీన వర్గాల చేతివృత్తుల, కార్మిక కర్షకుల, సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అనేక పోరాటాలు నిర్మించి నాయకత్వం వహించి ముందుండి పోరాడిన గొప్ప ప్రజా నాయకుడిగా ప్రజల మనిషిగా చట్టసభలలో తన గొంతును వినిపించి అనేక సమస్యల పరిష్కారం కోసం తన కొన ఊపిరి వరకు పోరాడిన నాయకుడు ధర్మబిక్షం అని పేర్కొంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం. ప్రదీప్ కుమార్, రవికుమార్, పి.ఆమని, ఎం.అఖిల, చెరుకు నాగభూషణం, ఈశ్వర్, బి. రాములు, ఎస్.సైదారావు, కే.జగన్ యాదవ్, ఎం. గోపాల్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థల బలోపేతంపై పార్లమెంట్‌లో ఈటల రాజేందర్




హైదరాబాద్ / నగరనిజం :పార్లమెంట్‌లో సహకార వ్యవస్థల బలోపేతం గురించి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. భారతదేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని, అందులో సహకార వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సహకార వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా 60 రకాల కార్యాచరణలను అమలు చేస్తున్నారని, వాటి ఫలితాలు కనబడుతున్నాయని పేర్కొన్నారు. రూరల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌ను ఎక్సలెంట్ సెంటర్‌గా మార్చడం గొప్ప నిర్ణయమని, ఇది నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దోహదపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 8 లక్షల సహకార సంఘాలు ఉన్నాయని, వాటిలో 30 కోట్ల మంది సభ్యులున్నారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి సహకార వ్యవస్థలు కీలకమని, గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి, అంబేద్కర్ సూచించిన సమానమైన అభివృద్ధిని చేరుకోవడానికి ఇవి అవసరమని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సహకార వ్యవస్థను ప్రోత్సహించలేదని, అయితే అమిత్ షా దీని ప్రాముఖ్యతను గుర్తించి రూరల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఎక్సలెంట్ సెంటర్‌గా మారుస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ విధమైన కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక వ్యవస్థలో భారత్ 11వ స్థానం నుంచి 5వ స్థానానికి ఎదిగిందని, మూడో స్థానానికి చేరుకోవడంలో సహకార వ్యవస్థ ముఖ్య పాత్ర పోషిస్తుందని ఈటల రాజేందర్ అన్నారు.

నగరనిజం

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచాలి -మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్-

- రంజాన్ పండుగ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేసిన జహంగీర్ దంపతులు
- పారిశుద్ధ్య కార్మికులు దేవుడితో సమానం అన్న జహంగీర్ ఖాన్
- కార్మికుల జీతాలు పెంచాలని మున్సిపల్ కమీషనర్ కు విజ్ఞప్తి





రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కార్మికుల జీతాలు పెంచాలని మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ కమీషనర్ కు విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు దేవుడితో సమానం అన్న ఆయన... చాలీచాలని జీతాలతో పారిశుద్ధ్య కార్మికులు కుటుంబ పోషణ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంజాన్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం నాడు మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ దంపతులు తన నివాసంలో శంషాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా తాము కొత్త దుస్తులు ధరించినట్లుగానే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఏటా రంజాన్ మాసంలో కొత్త దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు దేవుడితో సమానమని ఆయన కొనియాడారు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు అనునిత్యం పారిశుద్ధ్యం కోసం కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారని జహంగీర్ ఖాన్ ప్రశంసించారు. శంషాబాద్ మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండడానికి ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులేనని ఆయన గుర్తు చేశారు. తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం ప్రజల సేవ కోసం పరితపిస్తుంటారని జహంగీర్ ఖాన్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ నేపథ్యంలో నిరుపేద కార్మికులను ఆదుకోవాలని లక్ష్యంతో ప్రతి ఏటా రంజాన్ మాసంలో పారిశుద్ధ్య కార్మికులను తమ కుటుంబ సభ్యులుగా భావించి కొత్త దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తమ ఇంట్లో తమ పిల్లలు, కుటుంబ సభ్యుల మాదిరిగానే కార్మికులు రంజాన్ పండుగనాడు కొత్త దుస్తులు ధరించాలన్నది తమ అభిమతమని మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో చాలీచాలని జీతాలతో కార్మికులు కుటుంబ భారాన్ని మోయలేక సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కార్మికుల జీవన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే శంషాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచాలని జహంగీర్ ఖాన్ కమీషనర్ సుమన్ రావుకు విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో కమీషనర్ పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టించుకోవాలని జహంగీర్ ఖాన్ కోరారు.

- జహంగీర్ ఖాన్ కు రుణపడి ఉంటాం -పారిశుద్ధ్య కార్మికులు

ప్రతి ఏటా రంజాన్ మాసంలో తమను కుటుంబ సభ్యులుగా భావించి కొత్త దుస్తులు పెడుతున్న కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు చెప్పారు.మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న జహంగీర్ ఖాన్ కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యంతో మెలగాలి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- మాజీ ఎంపీటీసీ మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో వైఎన్ఆర్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ నేత రాచమల్ల సిద్దేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు గణేష్ గుప్తా, కొలన్ మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, సామాజికవేత్త కందుకట్ల సిద్దురెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్






రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):హిందువులు ముస్లింలు మత సామరస్యంతో వెలగాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. గంగా జమున తహజీబ్ మాదిరిగా అనాధిగా తెలంగాణలో హిందువులు ముస్లింలతో పాటు క్రైస్తవులు కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆయన ప్రశంసించారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మాజీ ఎంపీటీసీ (కో ఆప్షన్ సభ్యుడు) మహమ్మద్ రఫీ బాయ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని వైఎన్ఆర్ గార్డెన్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... రంజాన్ తో పాటు క్రిస్మస్, దసరా పండుగలకు కుల మతాలకు అతీతంగా ప్రజలంతా మతసామరస్యంతో మెలుగుతుండడం అభినందనీయమన్నారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీక వంటివని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు వేడుకల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్,కోలన్ మహేందర్ రెడ్డి, మహమ్మద్ జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్,మహమ్మద్ నజీర్ బాయ్, జీవై ప్రభాకర్, చేవెళ్ల ప్రసాద్, వై కుమార్, తాజ్ బాబా,అంజద్ భాయ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# రంజాన్ సోదర భావానికి ప్రతీక - సామాజికవేత్త కథ సిద్దురెడ్డి-

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కందకట్ల సిద్దు రెడ్డి తో పాటు సినీ నటుడు ఇంద్రసేన్
- వైఎన్ఆర్ గార్డెన్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్






రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):హిందూ ముస్లిం సోదరులు సోదర భావంతో మెలగాలని ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు. శంషాబాద్ లో కుల మతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంగా మెలగడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గురువారం నాడు రంజాన్ వేడుకల్లో భాగంగా శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్ లో మాజీ ఎంపీటీసీ రఫీ బాయ్ నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి తో పాటు ప్రముఖ సినీ నటుడు ఇంద్రసేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి రఫీ బాయ్ తో పాటు పలువురు ముస్లిం నేతలకు ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్, కాంగ్రెస్ నేతలు మహమ్మద్ నజీర్ బాయ్, మహమ్మద్ ఇర్ఫాన్, అంజద్ భాయ్, తాజ్ బాబా తదితర నేతలకు సిద్దు రెడ్డి పండ్లు తినిపించి ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి... పండుగలు సోదర భావానికి ప్రతీక వంటివని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో హిందువులు ముస్లింల తో పాటు క్రైస్తవులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులందరికీ కందకట్ల సిద్దు రెడ్డి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కన్న పేగును కడ తేర్చిన కసాయి తల్లి

- మైలార్ దేవ్ పల్లిలో చిన్నారి మృతి కేసులో వీడిన మిస్టరీ
- కన్నతల్లి విజ్జి ఘాతుకానికి పాల్పడినట్లు గా తేల్చిన పోలీసులు
- భర్త కిడ్నీలు ఫెయిల్ కావడంతో ఆర్థిక భారం భరించలేక చిన్నారిని బకెట్ నీళ్లలో ముంచి చంపిన తల్లి
- మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ నరేందర్






రాజేంద్రనగర్, మార్చి 27(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి పరిధిలో సంచలనం సృష్టించిన చిన్నారి మృతి కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. నవ మాసాలు మోసి జన్మనిచ్చిన కన్నతల్లే చిన్నారిని కడ తేర్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు కు చిన్నారిని అత్యంత క్రూరంగా హత్య చేసిన కన్నతల్లి ఆరోగ్య విజ్జినీ అరెస్టు చేసినట్లు మైలార్దేవ్పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ గురువారం సాయంత్రం ప్రకటించారు.సీఐ నరేందర్ కథనం ప్రకారం ఈ ఘాతుకానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్య విజ్జి (30), మధులై మని దంపతులు గత కొంతకాలం బతుకుదెరువు కోసం రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి ప్రాంతానికి వలస వచ్చారు. వీరికి 14 రోజుల కూతురు ఉంది. అయితే విజ్జి భర్త మనీ గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. భర్త రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో వైద్యం ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. దీంతో కూతుర్ని పెంచడం ఆర్థిక భారంగా భావించిన విజ్జి... ఎలాగైనా సరే కూతుర్ని మట్టుబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో భర్త ఇంట్లో లేని సమయంలో పేగు బంధాన్ని మర్చిపోయిన కసాయి తల్లి విజ్జి.....చిన్నారిని బకెట్ నీళ్లలో ముంచి అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఆ తరువాత ఏమీ ఎరుగని నంగనాచిలా తాను బాత్రూంలో స్నానం చేస్తుండగా చిన్నారి బకెట్లో పడి చనిపోయినట్లు నాటకమాడి అందరినీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే 14 రోజుల పసికందు మంచం పై నుండి బకెట్లో పడడం పట్ల అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన మైలార్ దేవ్ పల్లి పోలీసులు.... తీగలాగితే డొంక కదిలిన చందంగా కన్నతల్లేఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు నిందితురాలు విజ్జిని అరెస్టు చేసి అత్యా నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ ప్రకటించారు.

# వారం రోజులే గడువు..

- మరో పోరాటానికి సిద్ధమవుతాం
- పదివేల మందితో ఫిల్మ్ సిటీని ముట్టడిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య
- అక్రమ అరెస్టులు చేయడం హేయనీయం
- పోలీసులు, రెవెన్యూ అధికారులు అన్నదండలతోటే రామోజీ భూ అక్రమాలు
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) నేతల మీడియా సమావేశం




ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : రామోజీ యాజమాన్యం ఆధీనంలో ఉన్న పేదల ఇండ్ల స్థలాలను విడిపించి పేదలకు పంపిణీ చేయకపోతే మరో పోరాటానికి సిద్ధమవుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.... ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి సర్వేనెంబర్ 189/1, 203లో 2007 సంవత్సరంలో ప్రభుత్వం ఇంటి స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చిన పేదలందరూ కలిసి తమ స్థలాల్లోకి వెళ్తే పోలీసులు అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చి నక్ష ప్రకారం పొజిషన్ కూడా చూపించారన్నారు. ఈ ఇండ్ల స్థలాలను రామోజీ యాజమాన్యం అక్రమించి లబ్ధిదారులను ఆ స్థలాల్లోకి రాకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. ఇంటి స్థలాలకు వెళ్లే దారిలో కందకాలు తీశారన్నారు. ప్రభుత్వ నక్ష రోడ్డును కూడా రామోజీ యాజమాన్యం ప్రజలును రానివ్వకుండా అడ్డుగోడ నిర్మించుకుందన్నారు. లబ్ధిదారులు తమ ఇండ్ల స్థలాల్లోకి వెళుతున్న క్రమంలో రెవెన్యూ పోలీసు యంత్రాంగం కుమ్మక్కై పేదలను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు తమ న్యాయమైన డిమాండ్ ని పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులు విచక్షణ రహితంగా ప్రవర్తించారన్నారు. ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ జగన్ కు గాయాలయ్యాయని తెలిపారు. మరో మహిళ ఎల్లమ్మ సొమ్మసిల్లి పడిపోయిందని గుర్తు చేశారు. రామోజీ ఆధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలను విడిపించి పేదలకు అప్పజెప్పకపోతే వారం రోజుల్లో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ పోరాటంతో ఇంతటితో ఆగకుండా రామోజీ ఆధీనంలో ఉన్న మరో 370 ఎకరాలను కూడా 10వేల మందిని సమీకరించి ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఒక 18 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న పేదలపై కేసులు నమోదు చేయడమే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మా రైతులకు తిరిగి భూములపై చెప్తామని చెప్పి మోసం చేసిందన్నారు. మళ్లీ ఫ్యూచర్ సిటీ పేరుతో 2500 ఎకరాల భూములను పేదల నుంచి సేకరించేందుకు పూనుకుంటుందన్నారు. ఈ క్రమంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన యాత్ర ముగింపు సందర్భంగా పోలీసులు ముందుగా అనుమతి ఇచ్చి చివరకు నిరాకరించాలన్నారు. ఫార్మా భూముల్లోకి సీపీఐఎం నేతలు, రైతులు వెళ్లకుండా హౌస్ అరెస్టులు చేశారని గుర్తు చేశారు. ఇది సరైంది కాదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మండల కార్యదర్శి సిహెచ్, బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ జగన్, మండల కమిటీ సభ్యులు ఆనందం, నర్సింహ, ఏ నర్సింహా, నాయకులు యాదయ్య, బాలరాజు, శ్రీను, చరణ్, యాదగిరి, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్ తదితరులున్నారు.

# సిద్దార్థ కళాశాల ఉపాధ్యాయుడికి డాక్టరేట్



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు డి. సైదాన్ కు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎన్ ఎఫిసియంట్ బ్రెయిన్ ట్యూమర్ క్లాసిఫికేషన్ ఫ్రమ్ ఎంఆర్ఐ ఇమేజెస్ యూసింగ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ అనే అంశం పై రిటైర్డ్ ప్రొఫెసర్ పి. ప్రేమచంద్, సిఎస్ఈ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ పి.వి.సుధ ఆధ్వర్యంలో ప్రయోగాత్మక పరిశీలన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి అందజేశారు. విశ్వ విద్యాలయం అధికారులు సమగ్ర పరిశీలన చేసి ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ మారగోని వెంకటేశం, డిపార్ట్మెంట్ హెచ్ఓడిలు, డైరెక్టర్లు, తోటి అధ్యాపకులు సైదాన్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం సైదాన్ మాట్లాడుతూ.. డాక్టరేట్ పొందడం ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ పొందేందుకు సహకరించిన సిద్ధార్థ యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ కి, తోటి ఉపాధ్యాయులకు, మిత్రులకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# యువత స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకోవాలి

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- నందివనపర్తిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంది వంశీ గ్రామంలో స్వయం ఉపాధి కోసం నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో వివిధ వ్యాపార రంగాలలో రాణించి, యువతకు ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని వ్యాపార నిర్వాహకులకు సూచించారు. అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. గ్రామంలో నూతనంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. సరళమైన ధరలతో నమ్మకంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నడపాలన్నారు. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, వారికి తమ అండదండలు ఎల్లపుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు పంది వంశీ రాజునాయక్ ను, తదితరులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దాసు, భాష, జంగయ్య, వెంకటేష్, చంద్రకాంత్, గణేష్, శ్రీనివాస్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగేటి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం, మార్చి 27 (నగరనిజం) : తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్, రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్, వంగేటి లక్ష్మారెడ్డికి గురువారం శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు గ్రామంలోని తమ యొక్క ఫామ్ హౌస్ లో ఆయన జన్మదిన వేడుకలను పలువురు అట్టహసంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు బీఆర్ఎస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. వంగేటి లక్ష్మారెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, కలకాలం ఆయుష్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో నిరంతరం కొనసాగాలని పలువురు నేతలు ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. వ్యాపారంలో మరింతగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వంగేటి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి

- రామోజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ
- రాచకొండ సీపీ సుధీర్ బాబుకు సీపీఐ(ఎం) వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 27 ( నగరనిజం ) : 2007 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి సర్వేనెంబర్ 189/1, 203 లలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలు లబ్ధిదారులకే చెందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈ మేరకు గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుని కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007లో అప్పటి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి సర్వేనెంబర్ 189, 203లలో పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చి నక్ష ప్రకారం పొజిషన్ కూడా చూపించారన్నారు. ఈ ఇండ్ల స్థలాలను రామోజీ యాజమాన్యం అక్రమించి లబ్ధిదారులను ఆ స్థలాల్లోకి రాకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. ఇంటి స్థలాలకు వెళ్లే దారిలో కందకాలు తీశారన్నారు. హోటల్ యొక్క వ్యర్థాలు పోస్తున్నారన్నారు. ప్రభుత్వ నక్ష రోడ్డును కూడా రామోజీ యాజమాన్యం ప్రజలు ఎవరిని రానివ్వకుండా తమ సొంత రోడ్డు అయినట్టు వాడుకుంటుందని ఆరోపించారు. 2022 సంవత్సరంలో లబ్ధిదారులందరూ ఈ ఇండ్ల స్థలాల పొజిషన్లోకి వెళ్ళినప్పుడు అప్పుడున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు రామోజీ ఫిలింసిటీ యాజమాన్యాన్ని పిలిచి చర్చలు జరిపి 20 ఎకరాల నాలుగు గంటలకు బదులుగా బయట ఇతర సర్వే నెంబర్లలో 25 ఎకరాలు భూమిని ప్రభుత్వం ద్వారా కొన్ని ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులందరికీ లేఅవుట్ చేసి ప్లాట్లు చేసి ఇస్తామని పోలీసుల సమక్షంలో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాసి ఇవ్వడం జరిగిన్నారు. కానీ నేటికీ పరిష్కారం చేయకుండా రామోజీ యాజమాన్యం ఇంటి స్థలాల లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతుందన్నారు. పేదల ఇంటి స్థలాలలోకి వెళితే పోలీసులు లబ్ధిదారులను, సీపీఎం నాయకత్వాన్ని అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల సమస్యను సంబంధిత అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డీజీ నర్సింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, సిహెచ్ బుగ్గరాములు, పి జగన్, మండల కమిటీ సభ్యులు ఎం.ఆనంద్ పాల్గొన్నారు.

# ఐజెల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య




శంకర్ పల్లి (కొండకల్) మార్చ్ 27 ( నగర నిజం)శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో స్వచ్ఛమైన నీరు త్రాగడం వల్లనే మానవులు సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారుగురువారం మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా మరియు బేయర్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి గౌరవ శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన ఐజాల్ నీటి శుద్ధి యంత్రం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించడం జరిగింది గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం మరింత అవసరమని ఇంకా చేవెళ్ల నియోజకవర్గం లో అవసరమైన గ్రామాలలో మీ సంస్థ ద్వారా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సంస్థ ప్రతినిధులను కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో బేయర్ సంస్థ ప్రతినిధులు దేవదాస్ బలిగ, డాక్టర్ శైలేష్ శుక్ల, ధనలక్ష్మి సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా డైరెక్టర్ రవి సేవక్, వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ హెడ్ అప్ ఆపరేషన్ శంకర్ లాల్ బత్ర, శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్ , ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, మహిపాల్, ఎం పి ఓ, గిరి రాజ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి రియాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు

NN
NEWS
నగరనిజం